Sub: తెలుగు Class VIII Read & write (5 times)

May Month Work Sheet

ప్ర: పురుషములు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ: పురుషములు మూడు రకాలు అవి:

1) ప్రథమ పురుష 2) మధ్యమ పురుష

3) ఉత్తమ పురుష

i) ప్ర: ప్రథమ పురుష అనగానేమి? ఉదాహరణలు

జ: ఎదుటి వారిని, ఇక్కడ లేని వారిని గురించి మాట్లాడుకున్నామో వారిని సూచించు నవి ప్రథమ పురుష పదాలు అంటారు.

ఉదా: వాడు, ఆమె, అవి, అది మొదలైనవి.

ii) ప్ర: మధ్యమ పురుష అనగానేమి? ఉదాహరణలు

జ: మన ముందర ఉన్న వ్యక్తి గురించి కాని వస్తువుల గురించి కాని తెలుపునది మధ్యమ పురుష అంటారు. ఉదా: నీవు, మీరు ఇవి మొదలైనవి.

iii) ప్ర: ఉత్తమ పురుష అనగానేమి? ఉదాహరణలు

జ: తనను గురించి తాను మాట్లాడునది అంటే తన గురించి తెలియజేయునది ఉత్తమ పురుష

ఉదా:- నేను, మేము.

Read & write 5 times

II కాలములు Class-VII

1ప్ర: కాలములు ఎన్ని రకాలు అవి ఏవి?

జ: కాలములు మూడు రకాలు (3) అవి

i) భూతకాలము. ii) వర్తమానకాలము

iii) భవిష్యత్కాలము.

2) ప్ర: భూతకాలము అనగానేమి? ఉదాహరణలు

జ: జరిగిపోయిన పనిని తెలియ చేయునది "భూత కాలము.

ఉదా:- రాముడు చదివెను

సీత చదివెను.

3ప్ర: వర్తమాన కాలము అనగానేమి?

ఉదాహరణ తెలుపుము?

జ: జరుగుచున్న పనిని తెలియచేయునది "వర్తమాన కాలము. ఉదా:- రాము చదువుచున్నాడు.

సీత చదువుచున్నది.

4ప్ర: భవిష్యత్కాలము అనగానేమి?

ఉదాహరణ తెలుపుము?

జ: జరుగబోవు పనిని తెలియచేయునది

"~~భవిష్యత్~~ భవిష్యత్కాలము అంటారు

ఉదా:- రాము చదువగలడు.

సీత చదువగలదు

Scanned with CamScanner

Class-VIII Read & write 5 times.

## III. విభక్తి ప్రత్యయములు

1Q: విభక్తి ప్రత్యయములు అంటే ఏమిటి?

Ans: విభాగం అనే అర్థం గలది విభక్తి.

విభక్తులుగా వాడబడు పదములను మరియు అక్షరములను విభక్తి ప్రత్యయములు అని అంటారు. ఇవి పదాల మధ్య సంబంధాన్ని తెలుపుచున్నవి.

2Q: విభక్తి ప్రత్యయములు ఎన్ని రకాలు అవి ఏవి?

Ans: విభక్తి ప్రత్యయములు ఎనిమిది (8) రకాలు

అవి:

| | విభక్తి | | ప్రత్యయాలు |
|---|---|---|---|
| 1. | ప్రథమా విభక్తి | ↔ | డు, ము, వు, లు. |
| 2. | ద్వితీయా విభక్తి | ↔ | నిన్, నున్, లన్. |
| 3. | తృతీయా విభక్తి | ↔ | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| 4. | చతుర్థీ విభక్తి | ↔ | కొఱకున్, కై. |
| 5. | పంచమీ విభక్తి | ↔ | వలనన్, కంటెన్. పట్టి. |
| 6. | షష్ఠీ విభక్తి | ↔ | కిన్, యొక్క, లోన్, లోపలన్. |
| 7. | సప్తమీ విభక్తి | ↔ | అందున్, నన్. |
| 8. | సంబోధన ప్రథమా విభక్తి | ↔ | ఓ, ఓయీ, ఓరీ, ఓసీ. |